క్లుప్తంగా

చిట్టీల పేరుతో మోసం
పోలీసులకు బాధితుల ఫిర్యాదు

పట్టణ పోలీస్‌స్టేషనలో ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు

నిడదవోలు: చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసిన ఓ మహిళపై బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జగన్మోహన్‌రావు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని గాడమీడికి చెందిన మెర కనవల్లి తిరుమల అనే మహిళ 8 ఏళ్లుగా చిట్టీలు వేస్తోంది. ఆ నమ్మకంతో తన వద్ద చిట్టీలు వేసిన 70 మందికి చెందిన రూ.90 లక్షలతో ఈనెల 18 తేదీ నుంచి ఆమె కనప డకుండా పోయింది. బాధితులకు అను మానం వచ్చి ఇంటికి వెళ్లి ఆమె భర్త వెంక టరమణను అడగగా తనకు ఎటువంటి సం బంధం లేదని తెలిపాడు. దీంతో మోసపో యామని గ్రహించిన బాధితులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లిదండ్రులకు కుమారుడి అప్పగింత

కింగ్‌ఘక్‌ను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న నిర్వాహకులు

- పశ్చిమ బెంగాల్ నుంచి తప్పిపోయి వచ్చిన యువకుడు
- హృదయాలయంలో ఆశ్రయం

నిడదవోలు: స్థానిక సహాయ స్వచ్ఛంద సంస్థ ఆదర్శంతో నిర్వహిస్తున్న హృదయాలయం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఆటిజంతో బాధ పడుతున్న 18 ఏళ్ల యువకుడిని బుధవారం నిర్వాహకులు అతడి తల్లిదండ్రులకు అప్పగించారు. పశ్చిమ బెంగాల్ దక్షమన జిల్లా దదిపూర్ గ్రామం నుంచి కింగ్‌ఘక్ అనే యువకుడు గతనెల 22న రాజమహేంద్రవరం వచ్చాడు. అతడిని రాజమండ్రి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఇక్కడి మానసిక దివ్యాంగుల కేంద్రానికి పం పించారు. అప్పటి నుంచి అతడి చిరునామా తెలుసుకునేందుకు ప్రయత్నించి ఎట్టకేలకు తల్లిదండ్రుల కాంటాక్టు నంబరు తెలు సుకుని వారికి సమాచారం ఇచ్చారు. అతడి తల్లిదండ్రులు కృష్ణుడి మెడక్, రాఖీ మెడక్ బుధవారం హృదయాలయానికి చేరుకోగా అధికారుల సమక్షంలో వారి కుమారుడిని అప్పగించినట్టు నిర్వాహకులు దండే గణేష్ బాబు, ఎడ్యుకేటర్ బలగం విశాలాక్షి తెలి పారు.

వారాహీ.. విజయేశ్వరీ..

సింహారూఢగా విజయ వారాహి అమ్మవారు

బిక్కవోలు మండలం బలభద్రపురంలోని భూగర్భ వారాహి అమ్మవారి ఆలయంలో గుప్త నవరాత్ర ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇం దులో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం అమ్మవారు సింహారూఢ విజయ వారాహిగా భక్తులకు దర్శనమిచ్చారు.

– అనపర్తి



మామిడాకులతో పుష్పాలు, పసుపు కొమ్ములతో..

పుట్టేటికుర్రలో శాకంబలిగా..

అమ్మ.. బహురూపిణిగా..

అంబాజీపేట: మండలంలోని మామిడాకులలోని లక్ష్మీ వారాహి అమ్మవారు వివిధ పుష్పాలు, పసుపు కొమ్ములతో, పుట్టేటికుర్రు గ్రామ దేవత బూరుగులమ్మ తల్లి శాకం బరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బూరుగులమ్మ తల్లికి భక్తులు బూరెలు, గారెలు, అరిసెలు, పులిహోర, పెసరపప్పు, రవిమిడి, దధ్యోదనంతో పాటు, లడ్డు, కాజా, మైసూర్‌పాక్, పాయసం తదితర వంద రకాల సంప్రాదాలతో అషాఢ సారెను ఒగ్గాళ్లే సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు కళ్ల బీర, గాజులు, పసుపు, కుంకుమ, వంద్ల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బూరుగులమ్మకు అషాఢ సారె తీసుకువెళ్తున్న మహిళలు

నిర్జీవ నేలలో ఉద్యాన హేల

ఆదర్శంగా నిలుస్తున్న సర్వరీ రైతు

మామిడికుదురు: చుట్టూ ఆళ్ళా రెరువులు... ఎటు చూసినా రొయ్యలు, చేపల సాగు. ఆలాంటి చోట సున్నితమైన మొక్కల పెంపకమా? సాధ్యం కాదం టూ కొందరు పెదవి విరిచారు. కానీ, ఆయన పట్టు వదలని విక్రమార్కుడిలా ముందడుగు వేశారు. తలపెట్టిన కార్యాన్ని రెండేళ్లలోనే సాకారం చేసి లూటుకుర్రు గ్రామాన్ని సర్వరీ వలంలో నిలబె ట్టారు. ఆయన పేరు భోనం సత్తిరాజా. చదివింది పదో తరగతే అయినా మొక్కల పెంపకంపై ఉన్న మక్కువ, అనుభవం సర్వరీ రంగంలో రాణించేలా చేశాయి. ఇప్పటికే కడియం, అనంతపురం జిల్లాల్లో సర్వరీలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహి స్తున్నారు. రెండేళ్ల క్రితం లూటుకుర్రులో ఐదు ఎక రాల విస్తీర్ణంలో సర్వరీని ప్రారంభించారు. ఆళ్ళా

స్వీట్ లెమన్

రెరువుల మధ్య మొక్కల పెంపకం కత్తి మీద సామే అయినా, శ్రద్ధేశ్ శ్రద్ధతో అనుకూల వాతావర ణాన్ని సృష్టించి అద్భుత ఫలితాలు సాధించారు. ఇక్కడి మొక్కలు ప్రస్తుతం ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాలకు సైతం ఎగుమతి అవుతుండటం విశేషం. వ్యాపారమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తూ ఎందరికో నిలుస్తున్నారు సత్తిరాజా.

స్వగ్రామంలో ఉపాధి కల్పనే లక్ష్యం

నా సొంత ఊరు లూటుకుర్రులో సర్వరీ పెట్టి ఇక్కడి యువతకు ఉపాధి చూపించాలనేది నా బల మైన కోరిక. చుట్టూ ఆళ్ళా రెరు వులు ఉండటంతో ఇక్కడ మొక్కలు బతకవని చాలామంది చెప్పారు. కానీ పట్టుదలతో ప్రయతి స్తే సాధ్యం కానిది లేదని నమ్మాను. శాస్త్ర సాంకేతిక పద్ధతులు, సరైన యాజమాన్య విధానాలు పాటిం చి రెండేళ్లలోనే ఆశించిన ఫలితాలు సాధించాం. ఈ రోజు మన ఊరి మొక్కలు ఇతర దేశాలకు ఎగుమతి అవుతుండటో చాలా గర్వంగా ఉంది.

– బోణం సత్తిరాజా, లూటుకుర్రు

బరగ కాసిన పాలోసా ఫ్రూట్

ఎగుమతికి సిద్ధంగా ఉన్న బ్లాక్ పైకాస్ మొక్కలు

సర్వరీలో ఆకట్టుకుంటున్న అరేకా ఫామ్

ఫ్లవర్ ప్లాంట్ కూసెయిరా రోసెయా

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- ఆదిత్య త్రో వైస్ చాన్సలర్ సతీష్‌రెడ్డి
- అట్టహాసంగా హ్యాండ్‌బాల్ క్రీడలు ప్రారంభం
- దక్షిణాది రాష్ట్రాల నుంచి 250 మంది క్రీడాకారుల హాజరు

క్రీడాకారులను పలకరించి చేసుకుంటున్న సతీష్‌రెడ్డి

పెద్దాపురం: విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖ రాలు సాధించవచ్చని ఆదిత్య విద్యా సంస్థల ప్రో వైస్‌చాన్సలర్ సతీష్‌రెడ్డి తెలిపారు. నవోదయ విద్యాలయ సమితి నేతృత్వంలో హైదరా బాద్ రీజియన్ పరిధిలోని విద్యాలయాల క్రీడాకారు లకు స్థానిక పీఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాల యంలో బుధవారం హ్యాండ్‌బాల్ పోటీలు అట్టహాసం గా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు సాగే ఈ పోటీలను సతీష్‌రెడ్డి ప్రారంభిలని మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయాలు విద్యతో పాటు ఆటలకు సమాదిక స్థానం కల్పిస్తూ ఉన్నతమైన పౌరు లను అందిస్తోందన్నారు. సుమారు 250 మంది క్రీడా కారులు ఈ పోటీలకు హాజరయ్యారు. కార్యక్రమంలో పెద్దాపురం నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్ఎస్ కీర్తి, మహారాణి కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఎస్సీసీ ఆఫీసర్ ఎస్.సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు చక్రవర్తి, అనురాధ, సీనియర్ జనార్దన్ నాయుడు, పి.రామారావు, ప్రేమ లత, రాజ్యలక్ష్మి, ఎం.లక్ష్మణరావు, కె. విజయకుమార్, కె.రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

7 నెలలుగా నీరే ఆధారం!

- ఏడేళ్లుగా మంచంపైనే జీవనం!
- నేతన్న దీనావస్థ

మంచానికే పరిమితమైన పాన్నగంటి అప్పారావు

పిఠాపురం: తన చేతులతో అందమైన చీరలు నేసిన నేతన్నకు నేడు పంతో కష్టం వచ్చింది. చేయి తిరిగిన చేనేత కార్మికుడిగా పేరొందాడు. అనుకోని అతిథిలా వచ్చిన ఆపద అతనిని మంచానికి పడేసింది. గత ఏడే ళ్లుగా ఆయన మంచానికే పరిమితమ మయ్యాడు. శరీరం రాను రాను క్షీణించడంతో ఆహారం ఏదీ లోపలికి వెళ్లక కేవలం తాగు నీరు మాత్రమే ఆధారం గా ఏడు నెలలుగా జీవన పోరాటం చేస్తున్నాడు. కొత్తపల్లికి చెందిన చేనేత కార్మికుడు పాన్నగంటి అప్పారావు పరిస్థితి ఇది. అయన భార్య గతంలో మృతి చెందగా ఒక్కగానొక్క కూతురి వద్ద ఆయన ఉంటున్నారు. ఏడేళ్ల క్రితం కాలికి వచ్చిన పుండు ఆయనను మంచానికే పడేలా చేసింది ఆయన బం ధువులు చేస్తున్నారు. అది మానినా లేవలేని స్థితిలోకి వెళ్లిన అప్పారావు ఏడేళ్లుగా మంచానికే పరిమితమ యాడు. గత ఏడు నెలల క్రితం వరకు అతి కష్టం మీద ఆహారం అందించే వాళ్లమని, ఏడు నెలల నుం చి కేవలం మంచినీరు తప్ప మరేది తీసుకోలేక పోతున్నాడని అయనవారు తెలిపారు. చేనేత పైనే ఆధారపడి జీవిస్తున్న ఆ కుటుంబం భారమునకో కుండా ఆయనను గంట గంటకు మంచినీరు బాగు కాచాడుకుంటున్నారు. ఒక కేవలం తాగునీటితో ఇన్నాళ్లుగా జీవనం సాగించడాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

ఆకట్టుకుంటున్న 'గంట మందారం'

కొత్తపేటలో రామం ఇంట విరిసిన గంట మందారం

కొత్తపేట: సాధారణంగా మందార పువ్వు పైకి లేదా పక్కకు విడుస్తుంది కానీ ఈ మందారం తల కిందకి దించి గంట ఆకారంలో ఉంటుంది. అందుకే దాన్ని గంట మందారం పిలుస్తారు. స్థానిక కమ్మరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన పురోహితుడు పెద్దింటి రామచం ద్ర శ్రీహరి (రామం) రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాలు, నర్సరీల నుంచి రకరకాల మొక్కలు తెచ్చి తన ఇంటి పెరట్లో పెంచుతుంటారు. కడియపులంలోనే ఒక నర్సరీ నుంచి రామం నెల క్రితం గంట మందారం మొక్కను తెచ్చి పాతారు. దానికి రెండు రోజుల క్రితం మొగ్గ పూసింది. అది బుధవారం పువ్వుగాం విడినిం దని రామం తెలిపారు.

విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ మృతి



యడ్ల రామాంజనేయులు (ఫైల్)

రామచంద్రపురం రూరల్: కుటుంబ భారం మోసే యువ కుడి మృతితో ఆ కుటుంబీకులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని వెలంచాలెం గ్రామానికి చెందిన యడ్ల రామాంజనేయులు (33) తాపీ పని చేస్తూ వృద్ధురాలైన తల్లితో కలసి జీవిస్తున్నాడు. ఆత డికి 8 మంది అక్కలు, ఒక అన్నయ్య ఉన్నారు. కుటుంబ బాధ్యత నిర్వహించే వేసుకుని అక్కల పెళ్లిళ్లు చేయడంతో పాటు వారి మంచిచెడు అండే చూస్తూ ఉంటాడు. వృద్ధురాలైన తల్లి కళ్లు కనిపించని స్థితిలో అతడే ఆధారంగా ఉన్నాడు. ఈ క్రమంలో బుధవారం ద్రాక్షారామలో ఒక ప్రైవేటు భవనం పై అంతస్తులో పిట్ట గోడ నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో ఉన జారి 33 కేవీ విద్యుత్ లైన్ వైరు తగలంతో ప్రమాదానికి గురయ్యాడు. దీనితో స్థానికులు ద్రాక్షారామలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనితో రామాంజనేయులు సోదరుడు యడ్ల వెంకన్న ఫిర్యాదు, ఆసుపత్రి సమాచారాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపారు.

జయహో జాతీయ పతాకం..

మామిడికుదురులో జాతీయ పతాకం

నమూనాగా ఏర్పడిన విద్యార్థులు

మామిడికుదురు: స్థానిక పాఠశాలలో బుధవారం జాతీయ జెండా (పతాకం) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశ సమానా (మ్యాప్) ఆకారంలో నిలబడి, చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని అందరినీ అలరించారు. 1947 జూలై 22న రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని అధికారికంగా ఆమోదించింది కనుక ఆ రోజు పాఠశాలలో జాతీయ జెండా దత్తత దినోత్సవాన్ని జరుపుకొంటు న్నామనారు. మన జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య రూపొందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం యక్కలదేవర నాగన్న బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయితో ఏడుగురి అరెస్టు
నాలుగున్నర కేజీల సరకు స్వాధీనం

గంజాయి కేసు వివరాలు వెల్లడిస్తున్న నీలి సురేష్‌బాబు

రాజోలు: చెడు వ్యసనాలు, మద్యానికి బానిసైన ఏడుగురు యువకులు గంజాయి విక్రయానికి పాల్పడి నట్టినేటిబల్లి పోలీసులకు చిక్కారు. స్థానిక సీఐ కార్యాలయంలో సీఐ బి.సురేష్‌బాబు, ఎస్సై కె.దుర్గ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నట్టినేటిబల్లి మండలం గొంది గ్రామానికి చెందిన కొనసాగి దుర్గాప్రసాద్ అనే రింటు, మామిడికుదురు మండలం ఆదుర్రు గ్రామానికి చెందిన రాయుడు యశ్వంత్, నట్టినేటిబల్లి మండలం మోరిపోడు గ్రామా నికి చెందిన కొల్లాటి ధర్మరాజు అనే ధర్మ, కేశవదా సుపాలానికి చెందిన చెల్లబోయిన భగవాన్ అనే చిం టూ, ఉయ్యూరు వారి మెరక కంతేటి వారి పోడు గ్రామానికి చెందిన కదలి ప్రదీప్‌కుమార్ అనే పాండు, అదే గ్రామానికి చెందిన మత్తి ఆనంద్‌కుమార్, కేశవదా సుపాలానికి చెందిన కదలి హర్షవర్ధన్‌లను బుధవారం ఆరెస్సు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించారు. నర్సాపురణలలోని గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుంచి దుర్గాప్రసాద్ గం జాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించే ఉద్దేశంతో మిగిలిన స్నేహితులతో కలసి ఆంధ్రేశ్వ దేవస్థానం గ్రామంలోని బీచ్ వద్ద ఈ నెల 21న చిన్న పొట్లాలుగా కడుతున్నారు. ఈ సమాచారం తెలుసు కున్న పోలీసులు వారిని ఆదుపులోకి తీసుకుని 4.690 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ధర్మరాజు, యశ్వంత్, కిరణ్‌రాజు గత నెల 25న మెరి పోడులోని రంపాలమ్మ గుడి సమీపంలో గంజాయి, మద్యం సేవించి వి.వి.మెరక, కె.వి.పోడు ప్రాంతాల్లో ఇళ్లపై రాళ్లు విసరడం, కోళ్ల దొంగతనాలు చేసి బీభత్సం సృష్టించారు. అలాగే స్థానికంగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ బొమ్మతో ఉన్న శిలా ఫలకాన్ని ధ్వంసం చేశారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి వారిని అరెస్సు చేసిన అరెస్సు చేసిన సీఐ సురేష్‌బాబు, ఎస్సై కె.దుర్గ శ్రీనివాసరావులను ఎస్పీ, డీఎస్పీలు అభినందించారు.

మహిళ మృతి కేసులో 13 ఏళ్ల జైలు
ఇద్దరు దోషులకు కోర్టు తీర్పు

యానాం: పట్టణ పరిధిలో 2011లో జరిగిన ఓ మహిళ అనుమానాస్పద మృతికి సంబంధించి కేసులో నిందా రణ అనంతరం బుధవారం ఇద్దరికి 13 ఏళ్ల పాటు జైలు శిక్ష పడింది. వివరాల్లోకి వెళితే యానాంకు చెం దిన ఓలేటి సత్యవతి 2011 మే 9వ తేదీన అనుమానా స్పద స్థితిలో మృతి చెందింది. అప్పటి నుంచి పుదుచ్చేరి మూలో ఆదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ సాగుతోంది. ఈ క్రమంలో పట్టణ పరిధిలో పడమ్ట్యాంకు రోడ్డు, ఉదయకృష్ణ కాలనీ, దరియాల తిప్పకు చెందిన ఎ1 చెక్క శ్రీనివాసు, ఎ2 బలసాడి వెంకటేశ్వర్లును దోషులుగా నిర్ధారిస్తూ 9వ అదనపు జిల్లా న్యాయస్థానం పై విధంగా తీర్పు ఇచ్చింది. దానితో పాటు ఒక్కొక్కరికి రూ.15 వేల రూపాయ ఖరి మానా విధించినట్టు సీఐ డి.సురేష్‌బాబు తెలిపారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.లో)
కొత్త కొబ్బరి (స్కిందాలో)	20,000 – 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 – 12,000
కుడికే కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	23,000
గడుగు (వెయ్యి)	20,000
కుడికే కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	22,000
గడుగు (వెయ్యి)	19,000
నీటికాయ	
పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	15,000 – 16,000
కొత్త (పచ్చి)కాయ (వెయ్యి)	15,000 – 16,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	5,000
కిలో	350

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, వాలాతీ నగర్, సీరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్కెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీతలు: **కీపుడి సరోజ రాణి,** భర్త : శ్రీ సరోజ్ కీపుడి, ఇ.నెం.72-33-20, ఫ్లాట్ నెం.404, శ్రీ లత రెసిడెన్సీ, నారాయణపురం, పశ్చిమ గోదావరి మెయిన్ రోడ్, లాలా రెడ్డయ్య, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. **వేరొక దత్తదారు:** కేశాధి మెర్సెడ్స్ కృష్ణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, పార్టనర్, కృష్ణ దయలయ్య, ఇ.నెం.1-602, గీతా నగర్, లాలాచెరువు, దర్శనం రోడ్డు, పాలకొల్లు కాలనీ, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. **వేరొక దత్తదారు:** శ్రీమతి కొమ్మిడి, ఆర్.డబ్ల్యు.నెం.371/A, ఫ్లాట్ నెం.3 & 19, కొండమూరు, కొండమూరు గ్రామం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533106. **కీపుడి శ్రీనివాస్,** తండ్రి : లేటు సరోజ సత్యనారాయణ, ఇ.నెం.72-33-20, ఫ్లాట్ నెం.404, శ్రీ లత రెసిడెన్సీ, నారాయణపురం, పశ్చిమ గోదావరి మెయిన్ రోడ్, లాలా రెడ్డయ్య, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. **వేరొక దత్తదారు:** కేశాధి : మెర్సెడ్స్ కృష్ణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, పార్టనర్, కృష్ణ దేవలయ్య, ఇ.నెం.1-602, గీతా నగర్, లాలాచెరువు, దర్శనం రోడ్డు, పాలకొల్లు కాలనీ, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. **వేరొక దత్తదారు:** ఫ్లాట్ నెం.104, శ్రీనివాస అపార్ట్మెంట్, శ్రీనివాస్ రెసిడెన్సీ, ఆర్.ఎన్.నెం.371/6, ఫ్లాట్ నెం.3 & 19, కొండమూరు, కొండమూరు గ్రామం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533106 రాయ **డిమాండ్ నోటీసు ప్రకారం (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేదీ: 13.12.2024) తేదీ: 12-12-2024** నాటికి క్రెడిటరుకు బకాయి మొత్తము **రూ.26,01,447/-** (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఒక వేయి నాలుగు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు **ప్రస్తుత బకాయి మొత్తము తేదీ: 16.07.2026 నాటికి రూ.33,74,172/-** (అక్షరాల మూడు మరియు లక్షల డెబ్బై నాలుగు వేల నూట డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి ఆస్తులు ఆర్.ఎన్.నెం.371/A, ఫ్లాట్ నెం.3 & 19, కొండమూరు, కొండమూరు గ్రామం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533106 రాయ **డిమాండ్ నోటీసు ప్రకారం** సమగ్ర కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి "**నిర్జర ఎలా యున్నది అలానే**" ఏది ఏలా ఫ్లాంటే అలానే" "**అక్కడ ఏది ఉన్నదో అది**" మరియు "**ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా**" **పద్ధతిలో తేదీ: 10-08-2026** న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / మార్టిగేజర్(లు) తనఖాదారులకు ఇందునమూలుగా సూచించబడ్డమైనది.
బిడ్డర్లు వేలం తేదీకి ముందే **https://baanknet.com/eauction-psb/x-login** లో అనుసరించవలసి విధానం ప్రకారం, అనుసరించవలసి KYC పత్రాలు మరియు డిజిట్టల్ సర్టిఫికేట్ ఫీజులను సమర్పించి, ఆన్ లైన్ **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 10-08-2026, ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు (ప్రతి బిడ్డుకు 10 నిముల అవధితో పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ధరావతు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేదీ మరియు సమయము
రాజమండ్రి, పోస్టాఫీస్ వద్ద రిజిస్టర్డ సాలిన రిజిస్టర్డ సేల్ డీడ్ రాష్ట్రమెంట్ నెం.12524/2018, తేదీ.15.12.2018 ప్రకారం క్రీడిత పిరాటి రాణి, భర్త: శ్రీ పిరాటి శ్రీనివాస్ గారి పేరున గల అర్బ్ పెద్దాపురం: తూర్పుగోదావరి జిల్లా, రామచోడవరం దారిలో, కొండూరు గ్రామ పంచాయతీ, కొండమూరు గ్రామం, కొండమూరు పెద్దాపురి, ఆర్.ఎస్.నెం.371/6 లోని 2.5.06 సెంట్ల విస్తీర్ణం గల భూమి మరియు ఆతరువు పెరిగిన ఇతర వస్తు సంపద్రలోని భూమి కమిషన్ రేటు ఇప్పటి వరకే ఇంటి పైభాగ నిర్మితమైనదిగల ఫ్లాట్ నెం.104 (1) ఫ్లాట్ నెం.19 స్థల విస్తీర్ణం 500 చదరపు, దీనిలో సదరుగ పైన 250 చదరపు (2) ఫ్లాట్ నెం.3 స్థల విస్తీర్ణం 500 చదరపు, రెండు బెడ్‌రూం కలిగి ఒక్క బాల్కనీ 750 చదరపు విస్తీర్ణంతో ఇంటి పైభాగ నిర్మితమైనదిగల ఫ్లాట్ నెం.19 లోని మిగిలిన 250 చదరపు స్థలం - 60.00 అజట, **దక్షిణం:** ఫ్లాట్ నెం.20 లోని స్థలం కొలతేనే మరియు ఫ్లాట్ నెం.4 కొలతేనే - 112.06 అజట, **పడమర :** లే అవుట్ రోడ్డు - 60.00 అజట, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.18 లోని స్థలం కొలతేనే మరియు ఫ్లాట్ నెం.2 కొలతేనే- 112.06 అజట.. **పైన తెలిపిన స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్జీర్ణపు 1/216వ వంతు ఉమ్మడి వాటా అనగా, 37.5 చదరపు అడి 31.33 చదరపు అడ్డి ఉమ్మడి వాటాతో మరియు ఉమ్మడి పార్కింగ్ స్థలంతో కలుపు.**	21,85,000/-	2,18,500/-	10,000/-	23-07-2026 నుండి 09-08-2026 వరకు, ఉ॥10 గంటల నుండి సా॥ 04. గంటల వరకు

ఎన్‌కంబరెన్స్ (ఆధారాలనుబంధం): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్డర్ సమర్పించవలసిన మొత్తం, వేలంకి అందిన అన్నుల ఎన్‌కంబరెన్స్, బిడ్డింగ్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు అస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు గురించి వేలంలో పాల్గొనదలేచే బిడ్డర్ సంబంధిత సొంతత్రత వివరాలను చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబంధన గాని లేదా ప్రాతినిధ్యాన్ని గాని కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌లో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మార్పన పక్షం (మార్పన పార్టీ) క్లెయిమ్‌లు/ హామీలు / బకాయిలకు అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటర్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించరు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి, అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / పరిధి ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, లేవ్వు, ఆస్తిపైన్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.
అస్తుకు యొక్క సవివరమైన సమగ్ర సమాచారం కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.